అంబేద్కర్ జన్మదిన వేడుకలకు హాజరుకావాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఈనెల 14న చీపురుపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆ పార్టీ నాయకులు శనివారం నాడు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదిన వేడుకలకు మండలంలోని నాయకులందరూ హాజరు కవాలని వారు కోరారు. సోమవారం నాడు తన 135వ పుట్టినరోజు వేడుకలను జిల్లా, మండల, బిసి, దళిత బహుజన వైసిపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వారు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య,అద్దూరి కృష్ణారావు, తీగల బోసు బాబు,దన్నాన కన్నయ్య, మంగళగిరి యగ్నేష్, శివ, బోనెల నాగేంద్ర పాల్గొన్నారు.

ముస్లిం ఆస్తులు కబ్జా చేసి, కార్పొరేట్లకి ధారాదత్తం చేసే కుట్రలో భాగమే వక్ఫ్ బోర్డు సవరణ చట్టం

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మైనారిటీలకు, దళితులకు, క్రైస్తవులకు రక్షణ లేకుండా చేస్తూ ఆర్.ఎస్.ఎస్ మతోన్మాద ఎజెండాను బిజెపి అమలులో భాగంగా ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయదాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా శనివారం విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర వక్ఫ్ బోర్డు సవరణ చట్టం జీ.ఓ ప్రతులను అగ్నిలో దగ్ధం చేసి నిరసన తెలియచేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ ద్వారా ముస్లింల ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టనున్నారని ఆరోపించారు. ఈచట్టం ముస్లిం ఆస్తుల కబ్జా చేసి కార్పొరేట్లకి దారాదత్తం చేయడంలో కుట్రలో భాగమే తప్పా వక్ఫ్ ఆస్తులు అభివృద్ధి కోసం కాదని మండిపడ్డారు. ప్రతిపక్షాలు సూచించిన సవరణలను పరిగణనలోకి తీసుకోకుండా వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణను అర్ధరాత్రి సమయంలో మోదీ ప్రభుత్వం ఆమోదింపజేయించడంలో పార్లమెంటు ఉభయసభలను బుల్డోజ్ చేసిందని విమర్శించారు. మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ దేశాన్ని మతం పేరిట విభజించేందుకు స్పష్టమైన ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. బ్రిటీషోడిల విభజించి పాలించు విధానాన్ని భారత దేశంలో అనుసరిస్తూ మైనారిటీ వ్యతిరేక రాజకీయాలను బిజెపి అవలంభిస్తుందని ఆక్షేపించారు. బడా గుత్తేదారుల కోసం భూసేకరణ లక్ష్యంగా సాగే ప్రయత్నమే ఇదని దుయ్యబట్టారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సమయంలో వక్ఫ్ బోర్డు డబ్బును మైనారిటీల సాధికారత కోసం వినియోగిస్తామని బీజేపీ నేతలు బూకటపు హామీలు ఇచ్చారని చెబుతూ మౌలానా ఆజాద్ స్కాలర్షిప్ పథకాల కింద మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను ఆపేయడాన్ని సీపీఐ ఈ సందర్భంగా గుర్తుచేశారు. తరువాత చర్చి, క్రైస్తవ మైనారిటీల వ్యవస్థలు, ఆస్తులను లక్ష్యంగా చేసుకున్నా ఆశ్చర్యం లేదని వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వ పద్ధతి చాలా ప్రమాదకరమని హెచ్చరించారు. వర్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ కేవలం నల్ల స్ట్రిప్పులతో నిరసన తెలిపినందుకు మూడు వందల మంది ముస్లింలకు యూపీ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం మైనారిటీలను భయపెట్టడానికి కాకపోతే మరెందుకని ఆక్షేపించారు. దేశ ఐక్యతకు, రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు హామీనిచ్చే నిబంధనలకు విఘాతం కలిగిస్తూ మైనారిటీలను లక్ష్యంగా అమలవుతున్న విధానాలను ఎండగట్టాలని సీపీఐ ఉద్యమాలకి పిలుపునిచ్చిందన్నారు. ఈ పోరాటంలో ముస్లిం మైనారిటీ సోదరులు సిపిఐ నిర్వహిస్తున్న పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని బుగత అశోక్ కోరారు. విజయనగరం జిల్లా ముస్లిం సమాఖ్య నాయకులు షేక్ అస్లం మాట్లాడుతూ మా ముస్లిం భూములు కొల్లగొట్టే నల్ల చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతికిస్తూ సిపిఐ చేస్తున్న పోరాటాలకి మా ముస్లిం సమాఖ్య నుంచి ధన్యవాదాలు తెలుపుతున్నమని అదేవిధంగా వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కి వ్యతిరేకంగా సిపిఐ చేస్తున్న పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని తెలిపారు. ఈ నెల 16 వ తేదీన జరగబోయే ర్యాలీ మరియు ఆందోళనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు, విజయనగరం జిల్లా ముస్లిం సమాఖ్య నాయకులు మహమ్మద్ షరీఫ్, షేక్ ముస్తఫా, అబ్దుల్ రెహమాన్, సయ్యద్ ఇంతియాజ్, షేక్ దావుద్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యండి : భీశెట్టి బాబ్జి

కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన లోక్‌సత్తా పార్టీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన ఉపాధిహామీ పథకం పెండింగ్ బిల్లులు కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధిహామీ పథకంలో పనులు పూర్తిచేసి బిల్లులకోసం వేతనదారులతో పాటుగా కాంట్రాక్టర్లు ఎదురు చూస్తున్నారని అందుకే కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సహాయ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్‌లకు వివరాలతో కూడిన లేక రాసినట్లు తెలిపారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో లేఖను విడుదల చేసిన అనంతరం భీశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధిహామీ పథకం పెండింగ్ బిల్లులు సుమారు 2090 కోట్ల రూపాయలు ఉన్నాయని, శ్రీకాకుళం జిల్లాలో 197 కోట్లు, ప్రకాశం 122 కోట్లు, తిరుపతి 118 కోట్లు,అల్లూరి సీతారామరాజు జిల్లా 113 కోట్లు, విజయనగరం జిల్లాలో 111కోట్లు అత్య ధికంగా చెల్లించాల్సిన చెల్లింపులు ఉన్నా యని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లె పండగ కార్యక్రమం పేరిట గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువలు, బీటి రోడ్లు, సోప్ పిట్స్, మినీ గోకులాలు పనులకు శ్రీకారం చుట్టి పెద్దఎత్తున పనులు ప్రారంభించి పూర్తి చేసిందని, గత ఏడాది డిసెంబర్ 13 తరువాత రాష్ట్రంలో బిల్లులు చెల్లింపులు కాలేదని ఉపాధిహామీ పథకం వేతనదారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో పనులకోసం డబ్బులు వడ్డీలకు తెచ్చి సమయానికి ప్రభుత్వం చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికే చాలా పనులు పెండింగులో ఉన్నాయని రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే చెల్లింపులు విడుదల చేయాలని భీశెట్టి బాబ్జి కోరారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా నాయకులు అల్లంశెట్టి నాగభూషణం, పి.ఎల్.ఎన్. రాజు, బోర రమేష్, పొలుపర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యాకుసుమాలు

నారాయణ కళాశాలలో...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శనతో 94.52 ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ఏజీఎం విశ్వేశ్వరరావు డీన్ దామ వెంకటేశ్వరరావు తెలిపారు శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో డి సాయి కుమార్ 465, ఎం శ్రీ ప్రగతి 4 64, రవ్వ శ్రావణ్ కుమార్ 4 64, వీటితోపాటు 460 పైగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందారన్నారు కదా ద్వితీయ సంవత్సరం విషయానికొస్తే కేఎల్ శ్రీకాంత్ 9 85, జి ధన్యశ్రీ 9 83, ఆర్పి నారాయణ కుమార్ 9 80, కె అశ్విత 9 80, కే ఉపేంద్ర 9 80 వీటితోపాటు ద్వితీయ సంవత్సరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులు ఉత్తీర్ణత శాతం %శ్రీ% పొంది కళాశాలకు మెరుగైన ఫలితాలను అందించడం జరిగిందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ కళాశాలలో విజయనగరం జిల్లా టాప్ ఫైవ్ లో ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంతవరకు జిల్లాలో 95 ఉత్తీర్ణత సాధించిన ఘనత నారాయణకే చెందిందన్నారు నిరంతరం వెనుకబడిన విద్యార్థులను సైతం మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు ప్రయత్నం చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు రానున్న కాలంలో నారాయణ కళాశాల ఉత్తమ విద్యను అందించి మెరుగైన ఫలితాలను సాధించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో...





విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే జీ బీ వీ) ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించామని ఏపీసి డాక్టర్ ఏ రామారావు తెలిపారు. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత ఫలితంగా ఈసారి రెండు సంవత్సరాలలో అత్యుత్తమ విజయం సాధించామన్నారు. మొదటి సంవత్సరం విభాగంలో మొత్తం 824 మంది విద్యార్థినులలో 641 మంది ఉత్తీర్ణత సాధించి 78% విజయం సాధించామని రెండవ సంవత్సరం విభాగంలో 637 మంది విద్యార్థినులలో 581 మంది ఉత్తీర్ణత సాధించి 91% ఉత్తీర్ణత శాతం వచ్చిందన్నారు వీరిలో బైపిసి విభాగానికి సంబంధించి కె.అనూషా-423/440, కె.శైలజా-964మార్కులు (విజయనగరం), ఎంపీసీ విభాగంలో జి.తులసిశ్రీ-461/470 (కొత్తవలస), ఎన్. జ్యోతికా-969(ఎల్.కోట) సాధించారని ఇక వొకేషనల్ కోర్సు లోబి హారిక-491 మార్కులు(వేపాడ), ఎస్.రమ్య- 971 మార్కులు (జామి) విద్యార్థులు తమ ప్రతిభను చాటారన్నారు. కేజీబీవీలలో ఇటువంటి ఉత్తమ ఫలితాలు రావడం ఎంతో అభినందనీయమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు.

మహాత్మ జ్యోతి బాపులే... నెలిమర్ల : మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల జూనియర్ బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత ఫలితాలు సాధించారు. శనివారం ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. ఈ మేరకు గురుకులం ప్రిన్సిపల్ కె బి బి రావు మాట్లాడుతూ, ఇంటర్ ద్వితీయ సంవత్సరంకు సంబంధించి 91 మంది పరీక్షలు రాయగా 91 మంది పాసైనట్లు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి 107 మంది బాలికలు పరీక్షలు రాయగా, 103 మంది పాసైనట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో బి.శాంతి (బైపిసి- 980), ఎం.హాసిని(బైపిసి-980), ఏ.కీర్తన(బైపిసి-968), వి.కీర్తన(ఎంపీసీ-982), పి.ధనలక్ష్మి (ఎంపీసీ-977), బి.తేజస్విని (సిఇసి-948), ఎం.త్రివేణి(సిఇసి-956), మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని వెల్లడించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి బి. మౌనిక (ఎంపీసీ-460), జి.ప్రియాంక (ఎంపీసీ-459) మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు.

కెజిబివిలో... ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు అత్యధిక మార్కులు సాధించారు. శనివారం రాష్ట్ర విద్యాశాఖ 2024-25 ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు ఇంటర్మీడియట్ ఫలితాలలో మంచి మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 20మంది విద్యార్థినిలకు గాను 19-మంది విద్యార్థినీలు పాసయ్యారు. ఒక విద్యార్థి ఫెయిల్ అయినట్లు ప్రిన్సిపాల్ ఉమ తెలిపారు. జూనియర్ ఇంటర్ విద్యార్థులు ఎంపీసీలో 30-మంది విద్యార్థులను గాను 29మంది పాసైనట్లు ఆమె తెలిపారు. ఒక విద్యార్థిని ఫెయిల్ అయినట్లు తెలిపారు. మొత్తంగా 96శాతం ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఉమ, అధ్యాపకులు అభినందించారు.

గురుకుల పాఠశాలలో...

వేపాడ : మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థినిలు ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 62 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాయిగా 62మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విద్యార్థిని ఎం.కావ్య 961/1000 మార్కులు సాధించగా,బైపిసి విద్యార్థిని టీ.ఇక్షిత 954/1000 మార్కులు సాధించారు.అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 75 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై పరీక్ష రాయిగా 75 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారు.అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఎస్.సౌజన్య 454/470 మార్కులు సాధించగా, బైపీసీ విద్యార్థిని మామిడి సిరివెన్నెల 416/440 సాధించారన్నారు. కాగా ఈ ఏడాది పాఠశాలలో చదివిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు శతశాతం ఉత్తీర్ణ సాధించడం ఆనందంగా ఉందని ప్రిన్సిపాల్ యు.ఉషారాణి తెలిపారు.

విద్వాన్ జూనియర్ కళాశాలలో...



బొబ్బిలి : ఇంటర్ ఫలితాల్లో విద్వాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్ ఎంపిసిలో వి.పూజిత(465), ఎన్.దీక్షిత(465), ఎస్.జ్యోతిలక్ష్మి(464), బైపిసిలో వి.శ్రావణి(427) మార్కులు సాధించి విజయభేరి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలోజి.మోహనరావు 988, బి.డీలారాణి 988, సిహెచ్ సుస్మిత 986, బైపిసిలో ఎం.దీపిక 964 మార్కులు సాదించి సత్తా చాటారు. ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులను కరస్పాండెంట్ ఎం.వేణుగోపాలనాయుదు, ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మిప్రసాద్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా కరసడెంట్ మరిపి వేణుగోపాల్ నాయుదు విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తూ వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ అందిస్తూ విద్యార్థులను మంచి క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

వెంపదాపు జ్యోత్స్నకు స్టేట్ సెకండ్ ర్యాంక్...



గుర్ల : రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో చింతలపేట విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాల్లో వెంపదాపు జ్యోత్స్న 465/470 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకరుగా నిలిచింది. గుర్ల మండలం చింతలపేట గ్రామానికి ఈ విద్యార్థిని విశాఖపట్నంలోని నారాయణ జూనియర్ కళాశాల గాజువాక క్యాంపస్ లో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదువుతోంది. తమ కుమార్తె రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకోవడంతో తల్లి దండ్రులు వెంపదాపు పైడి నాయుదు, దేవిలు ఆనందం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా తమ గ్రామానికి చెందిన విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడంతో గ్రామస్థులు ఆమెని అభినందించారు.

మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలం పొగిరి గ్రామంలో శనివారం జడ్డు చిన్నమ్మడు అనే మహిళ వ్యవసాయ కల్లంలో పనిచేసుకుంటున్న సమయంలో ఒంటరిగా ఉందని అదును చూసుకొని ఓవ్యక్తి బైక్‌పై వచ్చి, ఏ ఊరు అమ్మ నీది అని అడగ్గా, ఈమె తిరిగి నీది ఎవరు అని అడిగే సమయంలో చిన్నమ్మడు కంటిలో కారం జల్లి, మనిషిని అమాంతం తిరగ దోసి సుమారు మూడు తులాలు బరువు గల పుస్తెలతాడుని మెడలో నుంచి లాగుతుండడంతో ఆ సమయంలో బాధితురాలు కేకలు వేస్తుండడంతో ఆమె భర్త వచ్చేసరికి ద్విచక్ర వాహనంపై నిందితుడు పరారయ్యాడు. తాడు లాగే క్రమంలో బాధితురాలు మెడకి గాయాలు అవడంతో ప్రథమ చికిత్స చేసుకొని రాజాం పోలీసు వాళ్ళని ఆశ్రయించగా పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దళిత రైతులు ఆందోళన

విశాలాంధ్ర-రాజాం : రాజాం పట్టణ పరిధిలో గల రంగప్ప చెరువును ఆధునీకరణ పేరుతో మున్సిపల్ అధికారులు జెసిబిలతో చెరువును ఆనుకొని ఉన్న రైతుల భూములను చదును చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. బాధితులు అధికారులను ప్రశ్నించగా ఇది ప్రభుత్వ భూమి అని అధికారులు బదులివ్వడంతో బాధితులకు నిరసన తెలిపి పనులను అడ్డుకున్నారు. 55 సంవత్సరాల క్రితం 114 సర్వేనెంబర్ లో ప్రభుత్వం దలితులకు, ఫ్రీడం ఫైటర్స్ పేరిట పట్టాలిచ్చిందని తాము వ్యవసాయం చేసుకుంటూ పట్టాదార్ పాసు బుక్కులు కలిగి ఉన్నామని, బ్యాంకులలో కూడా ఋణం ఇచ్చారని, రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తమకు గత నాలుగు రోజుల క్రితం నోటీసులు పంపి సెలవు దినాల్లో ఇప్పటికిప్పుడే మా భూములను ప్రభుత్వ భూములలో కలుపుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పేదల భూములను ఇలా దౌర్జన్యంగా లాక్కోవడం సరి కాదంటూ జెసిబిలను అడ్డుకున్నారు. పేదలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వమే ఇలా పేదల భూములు లాక్కునేందుకు ప్రయత్నం చేస్తుందని వెంటనే అధికారులు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే తమ నిరసన ఉధృతం చేస్తామని బాధితులు డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



విశాలాంధ్ర-గంట్యాడ : గంట్యాడ మండలం గింజే రు జంక్షన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీక్షంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. తాటిపూడి విహారయాత్రకు వెళ్లి శుక్రవారం అర్ధ రాత్రి బైకుపై వస్తుండగా రైలింగును ఢీకొని ఆలబిల్లి నాని అక్కడకక్కడే మృతి చెందాడు బైకు వెనుక కూర్చున్న భోగవరపు వంశీకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి స్థానికుల సహకారంతో 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నాని తండ్రి ఆలబిల్లి రాము శనివారము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గంట్యాడ ఇంచార్జ్ ఎస్సై అశోక్ కుమార్ తెలిపారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, సంఘసేవకులు తాడ్డి ఆదినారాయణ పెళ్లిరోజు సందర్భంగా శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉల్లివీది, ఫైర్ ఆఫీస్ వద్దనున్న ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహనికి రెండు బియ్యం బ్యాగ్ లను అందించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ మాట్లాడుతూ పుట్టినరోజు, పెళ్లిరోజులు పురస్కరించు కొని వృధా ఖర్చులు మానుకొని మా సభ్యులంతా పలు సేవా కార్యక్రమాలు చేస్తుంటామని, అందులో భాగంగానే నిరాశ్రయులకు బియ్యం అందించామని చేసిన సేవలతోనే మాకు సంతృప్తి లభిస్తుందని తెలిపారు.

పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దుతాం...

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. నగరంలో వివిధ చోట్ల గోడలపై పోస్టర్లు అతికించడాన్ని గమనించి తక్షణమే వాటిని తొలగించాలని సిబ్బందికి కమిషనర్ ఆదేశించారు. దీంతో ప్రత్యేక బృందాలు వివిధ ప్రాంతాలలో పర్యటించి గోడలపై ఉన్న పోస్టర్లను తొలగించి వేశారు. అలాగే గోడ రాతలను కూడా చెరిపి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దాలన్న విషయమై ఇదివరకే చాలాసార్లు ప్రజలకు విజ్ఞప్తి చేసామన్నారు. అయినా కొంతమంది పోస్టర్లు, పేపర్లు అతికించి ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారన్నారు. అటువంటి పోస్టర్లను గుర్తించి అతికించిన ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేయడంతో పాటు, అపరాధ రుసుములను కూడా విధించి వసూలు చేస్తామన్నారు. అలాగే ఎవరైతే పోస్టర్లను అతికిస్తారో ఆ సంస్థ లేదా వ్యక్తుల ద్వారానే మరల తొలగించి వేయిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా వివిధ సంస్థలు, ప్రజలు పై విషయాన్ని గుర్తించి ఎక్కడా పోస్టర్లు గాని గోడ రాతలు గాని చేపట్టరాదని మరోసారి తెలిపారు.

ఎల్.కోటలో ఎస్.కోట రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-లక్కవరపుకోట : మండల కేంద్రంలోని సచివాలయ కార్యాలయం పై అంతస్తుపై ఎస్ కోట రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయము శనివారం ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ మండలాలైన జామి, వేపాడ, లక్కవరపుకోట ఈ మూడు మండలాలకు పోలీసు సేవలు మరింత చేరువ అయ్యేందుకు మండల కేంద్రంలోని ఈ కార్యాలయం ప్రారంభించడం జరిగిందని ఈ గ్రామీణ మండలాల్లో శాంతి భద్రతలు పరిరక్షించడం కోసం సర్కిల్ ఇన్స్పెక్టర్ అందుబాటులో ఉండేందుకు ప్రారంభించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు అనధికారులు మూడు మండలాల ప్రజలు సహాయ సహకారాలు ఉంటే తనవంతుగా శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ నవీన్ పడాల్, జామి ఎస్ఐ వై వీర జనార్ధన్, ఏఎస్ఐ శ్రీనివాసరావు, హెచ్ సి పాపారావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీతంలో 'కెరీర్ మార్గదర్శకత్వం'పై అతిథి ఉపన్యాసం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాలలో కెరీర్ మార్గదర్శకత్వం అనే అంశంపై ఆరాధ్యుల మాధవి అతిథి ఉపన్యాసం ఇచ్చారు. ఈమె టెక్ మహీంద్ర కంపెనీలో సీనియర్ బి.ఏ, క్యూ.ఏ లీడ్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే కంప్యూటర్ సైన్స్ పాఠ్యాంశాల్లో అవగాహన పెంచుకోవాలని, కార్యశాలలకు, అవగాహన సదస్సులకు వెళ్లి కంప్యూటర్ సైన్స్‌లో ప్రావీణ్యం పెంచుకోవాలన్నారు కొత్తగా వస్తున్న సాంకేతికతలో ప్రావీణ్యం పెరుగుతుందని, అలాగే సమయపాలన పాటించాలని, దానివలన విజయం సాధిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి, మొదటి సంవత్సర విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ఎర్ర చెరువు ఆయకట్టు..!

గ్రీవెన్సెల్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో పెరుమాలి గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న ఎర్ర చెరువు ఆయకట్టు గుర్తించామని ఇటీవల రెవెన్యూ సదస్సులో గ్రామస్థులు, కొంతమంది రైతులు మండల గ్రీవెన్సెల్‌లో ఆక్రమణకు గురి అవుతున్నాయని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ ఫిర్యాదు స్వీకరించిన తెర్లాం తహసీల్దార్ హేమంత్ కుమార్ కింద స్థాయి సిబ్బంది అయినా రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తికి, ఆ గ్రామ ఇంచార్జి విఆర్వో సుధకు ఆదేశాలు జారీచేసి మండల సర్వేయర్‌తో చెరువు బౌండర్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయించి ఆక్రమణదారులను తొలగించమని తహసీల్దార్ ఆదేశాలు ఇచ్చియున్నారు. ఆఆదేశాలు మేరకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి శనివారం ఎర్ర చెరువు ఆక్రమణకు గురి అయినా బౌండరిను గుర్తించి జే.సి.బి సాయంతో చెరువు బౌండరిలో ఉన్న ఆక్రమణదారులను కొంతవరకు తొలగించడం జరిగిందని, మరికొంతమందికి ఫారం-7, ఫారం-6 నోటీసులు జారీ చేసి మిగతా ఆక్రమణదారులను తొలగించి ఎర్ర చెరువు చుట్టూ రౌండ్ ఫిక్స్ చేసి జేసీబీ సాయంతో బౌండర్ ఫిక్స్ చెయ్యడం జరుగుతుందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి విలేకర్లకు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో జిల్లా వెనుకంజ..!

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో విజయనగరం జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా చూసుకుంటే ప్రథమ సంవత్సరం ఫలితాలలో 65% సాధించి రాష్ట్ర వ్యాప్తంగా 12వ స్థానం రాగా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 80 శాతంతో 15వ స్థానంలో నిలిచింది. కనీసం రాష్ట్రవ్యాప్తంగా 10 స్థానం లోపు రాలేదు. ఇక ప్రథమ సంవత్సరం 17,630 మంది విద్యార్థులు హాజరు కాగా 11,525 మంది ఉత్తీర్ణత సాధించి 65 శాతాన్ని పొందారు ఒక అద్భుతం విషయానికి వస్తే 15,5 12 మంది హాజరుకాగా 12,340 మంది ఉత్తీర్ణత శాతం సాధించి 80 శాతం పొందారు. గవర్నమెంట్ కళాశాల విషయానికొస్తే మొదటి సంవత్సరం 18 28 మంది విద్యార్థులు హాజరుకాగా 885 మంది ఉత్తీర్ణత సాధించి 48.41 శాతాన్ని పొందారు, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 1376 మంది హాజరై 95 8 మంది ఉత్తీర్ణత సాధించి 70% పొందారు ఒక ఏపీ మోడల్ స్కూల్ మొదటి సంవత్సరం 1105 మంది హాజరుకాగా 880 ఉత్తీర్ణత పొందారు, ప్రతి సంవత్సరం 853 మంది హాజరు కాగా 79 మంది ఉత్తీర్ణత పొందారు కేజీబీవీ విషయంలో మొదటి సంవత్సరం 589 మంది విద్యార్థులకు గాను 432 మంది ఉత్తీర్ణత శాతం, ద్వితీయ సంవత్సరంలో 419 మందికి గాను 388 మంది ఉత్తీర్ణత సాధించారు ఇక ప్రైవేట్ కళాశాల విషయానికొస్తే మొదటి సంవత్సరం 13,429 మంది హాజరుకాగా 8,799 మంది ఉత్తీర్ణత సాధించి 65.52 శాతం, ద్వితీయ సంవత్సరంలో 12,439 గాను 9,780 మంది ఉత్తీర్ణత శాతం సాధించి 78. 62 శాతాన్ని పొందారు వీరితోపాటు సోషల్ వెల్ఫేర్ తదితర కళాశాలలకు సంబంధించి విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్లు ఆర్ ఐ ఓ మజ్జి ఆదినారాయణ తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు మే 12వ తేదీ నుండి పరీక్షలు నిర్వహిస్తున్నామని పరీక్ష ఫీజులు ఈనెల 12 నుండి 24 వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు.

మద్యానికి బానిసలుగా మారొద్దు : ఎక్సైజ్ సీఐ



విశాలాంధ్ర-కొత్తవలస : ఆల్కహాల్‌కు బానిసలుగా మారొద్దని కొత్తవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జీఎస్.రాజశేఖర్‌నాయుడు సూచించారు. కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్ (కేర్)వారి ఆదేశాల మేరకు శనివారం కొత్తవలస మండలంలోని కంటకాపల్లి వద్దనున్న శారద మెటల్స్ అండ్ అల్లోయ్స్ లిమిటెడ్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు ఆల్కహాల్ సేవంచడం వలన కలుగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అలగే ప్రభుత్వం చెపుతున్న నవోదయం 2.0 లో బాగంగా కొత్తవలస మండలం జోడుమెరక గ్రామంలో సోదాలు నిర్వహించి నాటు సారాయి తయారీకి ఉపయోగించే 150 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు సిఐ తెలిపారు. నాటుసారాయి తయారీ, రవాణ, అమ్మట లాంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్.రమ్యశ్రీ, వి.ఎస్.రాజు, సిబ్బంది హెచ్.సి ప్రసాద్, బి.ఆదినారాయణ, రమేష్, హరికిరణ్ తదితరులు పాల్గొన్నారన్నారు.

పైడితల్లి అమ్మవారి ఆలయాల్లో చండీ హోమాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : చైత్ర పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం పట్టణంలోని శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు.దేవస్థానంఆధ్వర్యంలో వనంగుడి,చదురు గుడి ఆలయాల్లో అమ్మవారికి అర్చకులు పంచామృత అభిషేకం చేసి పూజలు నిర్వహించారు.పైడిమాంబకు పూలాలంకరణలుచేసారు.దేవస్థానం ఇఓ కేఎఎన్ విడి ప్రసాదరావు పర్యవేక్షణలో దేవస్థానం వేదపండితులు లోకకళ్యాణం కోసం అమ్మవారికి చండీ పారాయణలు, చండీ హెూమాలు పూర్ణాహుతి నిర్వహించారు. కుటుంబ సమేతంగా భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలోని అంబటి సత్రం నుండి నీళ్ళట్యాంక్ జంక్షన్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై వేగనిరోధక నిర్మాణ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ఇంజనీరింగ్ సిబ్బంది ఈ మేరకు వేగనిరోధకాలను ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్రాంతంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అందువల్ల వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్లు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వాటి ఏర్పాటుకు మార్గం సుగమయింది. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామన్నారు. అతివేగం మంచిది కాదన్నది ప్రజలు తెలుసుకోవాలన్నారు. వేగనిరోధకాల వద్ద కచ్చితంగా వాహనాలను నియంత్రించి, మెల్లగా వెళ్లాలని చెప్పారు.

యుద్ధ ప్రాతిపదికన పైప్ లైన్ మరమ్మతులు

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలో ఏర్పడ్డ పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. కొత్తపేట జంక్షన్ వద్ద ఏర్పడ్డ రెండు పైప్ లైన్ లీకేజీ పనులను జెసిబి సహాయంతో సరిచేసామన్నారు. పైప్ లైన్ లీకేజీలు ఏర్పడ్డాయన్న విషయాన్ని తెలుసుకున్న కమిషనర్ తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఈసందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రజలకు రక్షిత మంచినీటిని అందివ్వడమే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. అయితే అక్కడక్కడ పైప్ లైన్ లీకేజీల సమస్య తలెత్తుతున్నాయన్నారు. వాటిని గుర్తించిన వెంటనే పరిష్కరించే దిశగా మరమ్మత్తు పనులను చేపడుతున్నామన్నారు. అలాగే వాటర్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశుభ్రపరుస్తున్నామన్నారు. సచివాలయాలవారీగా నీటి నాణ్యత పరీక్షలను కూడా జరిపిస్తున్నామన్నారు.

సాయి స్థూప నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రీమాపేట ఉమామహేశ్వరీనగర్‌లో కొలువైవున్న శ్రీకాశీవిశ్వేశ్వర సహిత శ్రీషిర్డీ సాయి దక్షిణాభి ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద 40 అడుగుల సాయి స్తూపంనకు శంకుస్థాపన జరిగింది. శనివారం ఉదయం 8.30 నిముషాలుకు వ్యవస్థాపక ధర్మకర్త, షిర్డీ సాయి సేవక్ సంఘ్ ఉప్పల బాపిరాజు దంపతులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధిలో భాగంగా తెలుగు రాష్ట్రలలో మొట్టమొదటి సారిగా 40 అడుగుల సాయి స్తూపం నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. ఈ స్తూపం మీద కలువ పువ్వులో ఆశీనులయిన సాయిబాబా నిలువెత్తు విగ్రహం భక్తులను ఎంతగానో ఆకర్షిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సాయి భక్తులు లిఖించబడిన సాయి నామకోటి పుస్తకాలను, నవధాన్యాలతో పాటు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

మత విద్వేషాలకు దూరంగా ఉండి పోలీస్ శాఖకు సహకరించాలి

పట్టణ సీఐ సతీష్ కుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : మత విద్వేషాలకు జరగకుండా సహక రించాలని బొబ్బిలి సిఐ కే సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని రాముడు వలస గ్రామంలో ఉన్న ఐజి బాప్టిస్ట్ చర్చి లో చర్చి అధ్యక్షులు సి హెచ్ యోహాను ఆధ్వర్యంలో చర్చి నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అన్యమత ప్రచారాల దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగిందని, వీటివలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు అసాంఘిక కార్యక్రమాలు జరగవని సీఐ తెలిపారు. నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉ పయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతాడ డేవిడ్ , సి హెచ్ పోలీసు, చింతాడ అజయ్, జి అబ్రహం , వీధి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర

టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం

- టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని..మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. శనివారం చీపురుపల్లిలో స్థానిక విలేకరులతో నాగార్జున మాట్లాడారు. టీటీడీపైన, గోమాతలపైన భూమన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ దేవాలయాలు, హిందూ ధర్మాన్ని ఎలా కాపాడాలో టీడీపీకి తెలుసన్నారు. వైకాపా హయాంలో సుమారు 150 దేవాలయాలను ధ్వంసం చేశారని,. ఆ కేసులన్నీ ఏమయ్యాయనీ ప్రశ్నించారు. ఈ ఘటనలో ఒకరినైనా పట్టుకున్నారా? అని నిలదీశారు. సింహాచలం దేవ స్థానంలో ఎన్నో ఆవులు సరైన పోషణ లేక చనిపోయాయి.. ఆ పాపం ఎవరిదన్నారు. ఇప్పుడు టీటీడీ మీద చెడు ప్రచారం చేస్తారాఅని ప్రశ్నించారు.

గోమరణాలపై తప్పుడు ప్రచారం... గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని నాగార్జున అన్నారు. గోశాలలో వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని.. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందని చెప్పారు. ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడ్డాయని తెలిపారు. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వివరించారు. గోసంరక్షణ శాలపై తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక దృష్టి పెట్టడంతోపాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షిస్తోందని చెప్పారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేయడం భావ్యం కాదన్నారు.

జియో ట్యాగింగ్, మరణాలపైనా అబద్దాలు... గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షిస్తుంటే... ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని నాగార్జున తెలిపారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుందన్నారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదంటూ అర్ధరహిత విమర్శలు చేస్తున్నారన్నారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదన్నారు. ఏదైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేస్తారని తెలిపారు. జనన, మరణాల రిజిస్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

శ్రీఅయ్యపాలే నిర్మాణ సముదాయాన్ని కేరళ శబరిమలై అర్చకులు సందర్శన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం లావేరు రోడ్డు నందు వెలసిన శ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి సమీపమున నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్ప ఆలయ నిర్మాణ సముదాయాన్ని కేరళ శబరిమలై మాలికాపురత్తమ్మ దేవాలయ మున్ మేల్శాంతి బ్రహ్మ ఎం.ఎన్. రెజి కుమార్ శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనతోపాటు పూజ్యగురువు వానపల్లి నాగేశ్వరరావు (పార్వతీపురం) సంతోష్ కుమార్ అఖిలభారత అయ్యప్ప ధర్మ సభ రాష్ట్ర కార్యదర్శి, పూజ్యగురువు శ్రీశివకుమార్ (సాలూరు) తదితరులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో చీపురుపల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎస్.వి.జి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, అప్పికొండ ఆది బాబు, దాసరి రవి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

13న జిల్లాస్థాయి సంస్థ వార్షికోత్సవ సభ

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : ఈనెల 13న సాయంత్రం 6గం.లకు. స్థానిక గురజాడ జిల్లా గ్రంథాలయంలో ఏ.పి. గాంధీ స్మారక నిధి జిల్లా స్థాయి సంస్థ 9వ వార్షికోత్సవ సభ ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు రొంగలి పోతన్న అధ్యక్షతన జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మరియు ప్రముఖ రచయిత డీవీజీ శంకర రావు, ఏపీ గాంధీ స్మారక నిధి ఉత్తరాంధ్ర సమన్వయ కర్త జట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు డోళ పారినాయుడు పాల్గొంటున్నా రని అన్నారు. సంస్థ నిర్వహించిన కార్యక్రమం నివేదిక సమర్పణ నూతన కార్యవర్గం ప్రకటన పలువురు సామాజిక సేవకులకు సన్మానాలుతో పాటు భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణపై సభలో చర్చించడం జరుగుతుందని రొంగలి పోతన్న ఒక ప్రకటనలో తెలిపారు.

మా బడికి రండి... అన్ని వసతులు ఉన్నాయి

విశాలాంధ్ర-చీపురుపల్లి : మా బడిలో చేరండి మీకు కావలసిన అన్ని రకాల వసతులు ఉన్నాయి అంటూ.. చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది గ్రామాలవారిగా పర్యటిస్తూ చేస్తున్న ప్రచారం పలువురిని ఆకట్టుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలోనే చేరి విద్యార్థులు వారి ఉన్నత భవిష్యత్తుకు బాటలను నిర్మించుకోవాలంటూ విద్యార్థులు చేస్తున్న వినూత్న ప్రచారం విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఆకట్టుకోవడం విశేషంగా మారింది. చీపురుపల్లి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధాన ఉపాధ్యాయులు కె చంద్రశేఖర్ కుమార్ తో పాటు పాఠశాలలో విద్యాబోధనలు అందజేస్తున్న పలువు ఉపాధ్యాయులు కూడా గ్రామాల వారీగా పర్యటించి 5వ తరగతి పాసైన విద్యార్థులు ఆరువ తరగతి నుండి తమ పాఠశాలలో ప్రవేశాన్ని పొంది ప్రభుత్వం మంజూరు చేస్తున్న పలు రకాల వసతులను సద్వినియోగం చేసుకోవాలంటూ ఉపాధ్యాయులు సైతం ప్రచారం చేయడం విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకుంటుంది. సెలవు దినాల్లో సైతం విద్యార్థులను ప్రోత్సహించుట కొరకు ఉపాధ్యాయులు పాఠశాల వారీగా పర్యటించి చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించుటకు కృషి చేస్తున్నారు. శనివారం మండలంలో పలు పాఠశాలలు పర్యటించి ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేర్పించడం ద్వారా వారికి అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని వారు వివరించారు. ప్రత్యేకించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు స్కౌట్, జిల్లాలో ఏకైక ఎన్సిసి యూనిట్ గల పాఠశాలని వారు విద్యార్థులకు ఈ పాఠశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు నేవీ ద్వారా అగ్నివీర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారు ఎన్సిసి కోట ద్వారా ట్రిబుల్ ఐటీ పాలిటెక్నిక్‌లో అవకాశాలను సాధించుకున్నారని, పాఠశాలలో చేరడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులను మోటివేట్ చేశారు. క్రీడలకు సంబంధించి

పాఠశాల ద్వారా ఎంతో మంది క్రీడాకారులు తగిన గుర్తింపును తీసుకొచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించినట్లు విద్యార్థులకు ఈయాడాది కూడా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి జరుపుతన్నట్లు ఈ సందర్భంగా హెచ్ఎం వివరించారు. ఈకార్యక్రమంలో ఎన్సిసి అధికారి మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎస్ రమేష్, ఆర్ చిట్టి బాబు, మురళి మాస్టర్, ఎం.కృష్ణారావు, ఎస్ రమేష్, కె.వి.ఆర్ మూర్తి, ఆర్ రామునాయుడు పిఈటీలు స్వరూప్, కే మురళీధర్‌రావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కె ఎల్ పురంలో ఉన్న శ్రీలక్ష్మి గణపతి కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారని. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470కు 465 మార్కులతో మూకల రూపిత జిల్లాలో ప్రథమ స్థానం బైపీసీలో 440కు 433తో బి.సంగీత ప్రథమ స్థానంలో నిలిచిందని ద్వితీయ సంవత్సరంలో ఎస్. యమున 1000కు 984 మార్క్లు సాధించారని ప్రిన్సిపల్ ఎల్.శివకుమార్ శనివారం తెలియజేసారు. విద్యార్థులకు యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేసారు. విద్యార్థులకు తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామన్నారు. కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు.

తెర్లాం : మండలంలో విద్యాశాఖ అధికారి

జే.త్రినాధరావు తెలిపిన వివరాల మేరకు శనివారం వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో పెరుమాలి మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారని ఎంఈఓ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపిసిలో 100%, బైపిసిలో 97%, సిఇసిలో 86% మొత్తంగా 95% ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. అదే విధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి టాపర్‌గా బి.శ్రీనిధి 961మార్కులతో, బైపిసి టాపర్‌గా సి.హెచ్.జగదేశ్వరీ 959 మార్కులతో, సిఇసి టాపర్‌గా అర్.హరీష్ 856 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. అదే విధంగా తెర్లాం కేజీబివి కాలేజ్‌కు చెందిన వి.కల్యాణి బై.పి.సి టాపర్‌గా నిలిచారని ఎంఈఓ జే. త్రినాధరావు శనివారం విలేకర్లతో మాట్లాడుతూ తెలిపారు.

బాడంగి : స్థానిక డాక్టర్ బి.అర్ అంబేద్కర్ గురుకులం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కె. ఎం.పి నారాయణ రావు తెలిపారు. 15 మంది పరీక్షకు హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఎంపీసీ విద్యార్థి డీ చందు 93 మార్కులు సాధించాలని తెలిపారు అదే విధంగా బైపిసికి చెందిన ఎన్ అనిల్ కుమార్ 932 మార్కులు సాధించాలని తెలిపారు. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 41 మందికి 35 మంది ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరానికి 115 మందికి 74 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం. 92 మంది 82 మంది సాధించరన్నారు. ఎంపీసీ ప్రియాంక 960 మార్కులు విస్తాదించారని తెలిపారు. బైపిసికి చెందిన డి జ్యోతి 9:35 మార్కులు సాధించారని అని తెలిపారు.

మెరకముడిదాం : మెరకముడిదాం మండలం గర్భాం ఆదర్శ పాఠశాలలో చదువుకున్న రిట్టపల్లి అభిషేక్‌కు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో వెయ్యి మార్కులకు గాను 875 సాధించాడు. విద్యార్థి నేపథ్యం పేద కుటుంబం.

రిట్టపల్లి తవిటియ్య, సునీతకు జన్మించిన కుమారుడు, మొదట నుండి పేద కుటుంబంలో జన్మించిన వ్యక్తి అయినప్పటికీ తల్లిదండ్రులు సలహా, ఉపాధ్యాయ సిబ్బంది సలహామేరకు చదవటం ఈస్థాయికి ఎదిగాడు. దీంతో తల్లిదండ్రులు అభినందించటంతో పాటు ప్రిన్సిపాల్ డి.వి.ఎస్.అరుణ, సిబ్బంది అభినందించారు.

మెరకముడిదాం : మండలంలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గర్భాం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయ బావుటా ఎగరవేశారు. కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సర బైపిసి విద్యార్థిని తాడ్డి తనూజ 1000 మార్కులకుగాను 987మార్కులు సాధించి మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమెకు పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి, కళాశాల సిబ్బంది స్థానికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండలంలోని ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన తాడ్డి తనూజా స్వగ్రామం గర్భాం. ఈమె తండ్రి సూర్యనారాయణ వ్యవసాయ కూలీ. తనూజ ప్రాథమిక విద్యను స్థానిక రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అభ్యసించింది. అప్పట్లో ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షలో మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచింది. స్థానిక రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ విజినిగిరి శంకర్, స్థానిక నాయకులు, గర్భాం గ్రామస్తులు తనూజకు అభినందనలు తెలిపారు.

దెంకాడ: దెంకాడ మండలంలోని అక్కివరం వద్ద గల ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరము రెండవ సంవత్సరం ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించినారని

ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు ఆమె తెలిపిన వివరాలు ప్రకారం రెండవ సంవత్సరంలో (ఎం పీ సీ)టెక్కలి సురేష్ 960/1000 డి.రమ (ఎంపీసీ) 958/1000 (బైపీసీలో) బి.దేవి 956/1000 కొట్టాడ మేఘన (బైపిసి) 952/1000 మార్కులు సాధించారని అలాగే జూనియర్ ఇంటర్ లో దాడిశెట్టి శ్యామల (ఎంపీసీ) 463/470 బి లక్ష్మి 462/470 (ఎంపీసీ) జి నిస్సి ప్రకాష్ (బైపిసి) 426/470 మార్కులు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ అభి నందించారు. ఇంటర్ ఫస్టియర్ మొత్తం 83% సెకండ్ ఇయర్ 99% ఉత్తీర్ణత సాధించామని ఆమె తెలిపారు.

వేపాడ : మండలంలోని వావిలపాడు గ్రామానికి చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతున్న విద్యార్థిని మిడతాడ లాస్య రత్న తన సత్తా చాటడంతో పాటు మంచి ప్రతిభ కనబరిచి

434/440 మార్కులు సాధించింది. లాస్యరత్న శ్రీచైతన్య(సరస్వతి సౌధం) విజయవాడ లో విద్యనభ్యసిస్తుంది. గ్రామానికి చెందిన మిడతాడ శ్రీనివాసరావు, శిరీషశ్రీ దంపతుల ఏకైక కుమార్తె ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో మంచి ప్రతిభ కనబరచడంతో లాస్యరత్న తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేపాడ : మండలంలోని బక్కు నాయుడుపేటలో

గల కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరవేశారని పాఠశాలల ప్రిన్సిపాల్‌లు కిరణ్మయి,ఆర్. ఈశ్వరరావు తెలియజేశారు.ఈ మేరకు కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న 39మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 39మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో గ్రేడ్(ఏ)కు35 ఎంపికవగా గ్రేడ్(బి)కు 4గురు ఎంపికయ్యారన్నారు. కాగా ఎం.పి.హెచ్.డబ్ల్యు, గ్రూప్‌కు సంబంధించి బి.హారిక 491 మార్కులు, డి.అరుణ 486 మార్కులు, ఎన్.కల్పన 482 మార్కులు సాధించారు.అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి సి.ఎస్.ఈ, గ్రూపు సంబంధించి 18మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 18మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, వీరందరూ (ఏ) గ్రేడ్‌లో నిలిచారని అన్నారు. వీరిలో డి.స్రవంతి 956 మార్కులు మార్కులు, మానస 946 మార్కులు, జి.సరోని 936 మార్కులు, బి.నీలిమ 926 మార్కులు సాధించారన్నారు. అలాగే ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి 75 మంది విద్యార్థులు పరీక్ష రాయిగా 67మంది విద్యార్థులు పరీక్షలు పాసై (89.33 శాతం) నిలిచారని, అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 61 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 60 మంది విద్యార్థులు పరీక్ష పాసై (98.34)శాతం ఉత్తీర్ణత సాధించారు.అలాగే ఈ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన ద్వితీయ సంవత్సరం విద్యార్థులు దమ్ము దివ్య ఎంపీసీ 946 మార్కులు, పి అఖిల బైపిసి 939 మార్కులు, కే.లత సీఈసి 763 సాధించారన్నారు. అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఒబ్బిన లోకేష్ ఎంపీసీ 456 మార్కులు, కే.సంధ్య 446 మార్కులు సాధించగా, మంచిన వాణి బైపిసి 416 మార్కులు, అలాగే రెడ్డి నవ్యశ్రీ సిఇసి 332 మార్కులు, సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ అన్నారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు అభినందించారు.

వంగర : మండలంలో మద్దువలస ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థి బూరాడ ప్రమీల

ఇంటర్ పరీక్షల్లో మండల రాపర్ గా నిలిచింది. మద్దువలస జూనియర్ కాలేజీ ఇంటర్ సెకండియ పరీక్షకు హాజరై ఈ మండలంలో గలమూడు కాలేజీల విద్యార్థుల మీద అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా తన సత్తాను చాటింది. ఈ జూనియర్ కాలేజీ నుంచి ఇంటర్ సెకండియర్ విద్యార్థులు పరీక్షలకు 103మంది అన్ని గ్రూపులవారు హాజరు కాగా 88 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ కాలేజీ నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుండి పరీక్షలకు 107 మంది విద్యార్థులు హాజరై 73 మంది పాలయ్యారు. సెకండియర్ విద్యార్థులు పరీక్షలకు 103 హాజరై 88 పసయ్యారు.ఈ కాలేజీ నుంచి ఇంటర్ సెకండియర్ బైపిసీ 906 మార్కులు సాధించినందుకు విద్యార్థులకు తల్లి తండ్రులతోపాటు కాలేజీ ప్రిన్సిపాల్ లెక్చరర్లు అభినందించారు.ఈ మేరకు కాలేజీ ప్రిన్సిపాల్ కోట రవిశంకర్ వెల్లడించారు. అదేవిధంగా డాక్టర్ బి. ఆర్ అంబే ద్కర్ మహిళా కాలేజీ నుంచి మొత్తం ఇంటర్ సెకేండియర్ విద్యార్థులు 60 పరీక్షలకు హాజరు కాగా 60 మంది పాసైశతాశాతం ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ ఇంటర్ పరీక్షలకు 68 మంది విద్యార్థులు హాజరై 61మంది ఉత్తీర్ణులయ్యారు. ఈకాలేజీ చెందిన బైపీసీ విద్యార్థిని టి.శ్రావణి 1000 గాను 963 మార్కులు సాధించి బై పీసీ నుండిమూడు కాలేజీల నుంచి పరీక్షలకు హాజరైన విద్యార్థుల కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచింది. ఆ కాలేజీ లో ప్రథమ స్థానంలో నిలిచింది. కేజీబీవీ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో 60మంది హాజరై 60 మంది విద్యార్థులు పాసై శతాశాతం ఉత్తీర్ణులై తమ సత్తాను చాటారు.

మెరకముడిదాం : ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మండలంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా విద్యార్థిని విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తమ ఫలితాలను కనబరిచారు. గర్భాం గ్రామానికి చెందిన విద్యార్థిని తాడ్డి తనూజా ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో బైపీసీలో 1000 మార్కులు గాను 987 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. అదేవిధంగా సోమలింగాపురంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని బైపీసీ విద్యార్థిని మండల సౌమ్య 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించి కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు 100కి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు 96.62%తో

ఉత్తీర్ణత సాధించారు. ఈ విద్యార్థిని విద్యార్థులకు ఏపీ మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపాల్ డి వీఎస్ అరుణ కుమారి, సామలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిల్లా శ్రీనివాసరావు, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్య బేగం విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

చీపురుపల్లి : ఈరోజు విడుదలైన ఇంటర్ ఫలితాలలో పి.వైష్ణవి 464మార్కులు(464/470)

సాధించి ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో చీపురుపల్లి పట్టణంలో ప్రథమ స్థానం సాధించింది. ఆర్.రోహిత్ 463 మార్కులతో పట్టణంలో రెండో స్థానం సాధించారు. అదేవిధంగా బైపీసీ విభాగంలో కె.రేచల్ జ్యోతి ఌ433 మార్కులు(433/440) సాధించి బైపిసి విభాగంలో పట్టణంలో మొదటి స్థానం సాధించిందిఌ. వీరిని కళాశాల ప్రిన్సిపల్ ఏ.డి.ఎస్.ఎస్.ప్రసాద్‌ప్రత్యేకంగా అభినందించారు. సెకండ్ ఇయర్ ఫలితాలలో పి.స్రవంతి 984 మార్కులు, బి.లలితాకుమారి 980వి.మార్కులు ఎం.పి.సి విభాగంలో సాధించారు. పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులను మరియు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ మరియు అధ్యాపకులు అభినందించారు.

విజయనగరం టౌన్ : శనివారం విడుదలైన

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని పిఎన్ నాయుడు అన్నారు. ఎంపీసీ విభాగంలో జయేంద్ర నాయుడు 990, పి.లావణ్యశ్రీ 989, జి.మోహన్ వంశీ 989, బైపీసీ విభాగంలో పి.లావణ్యశ్రీ 989, ఎం.ఈశ్వరతేజ 988 మార్కులు సాధించడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో సి.భవాని 466, వి.గీతాలావణ్య రెడ్డి 466, బైపిసి విభాగంలో కృష్ణప్రియ 432 దీప్తిమయ 432, జ్యోతి స్వరూప 432, కీర్తన 432 మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. మెరుగైన ఉత్తీర్ణత శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ వాసు బాబు, జోనల్ ప్రిన్సిపాల్ కే శ్రీధర్, జోనల్ ఏవో కే మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర ఎనలేనిది : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోను, శాంతిభద్రత పరిరక్షణలోను సిసి కెమెరాల పాత్ర ఎన లేనిదని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ప్రజల భద్రతలో సిసి కెమెరాల పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను చేధించుటలోను సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. పబ్లిక్ మరియు ప్రైవేటు స్థలాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుతో చోరీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. ఒకవేళ నేరం జరిగితే నేరం జరిగిన తీరును సిసి కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజులు పరిశీలించి, వాటి ఆధారంగా కేసులదర్యాప్తు చేపట్టడం, నేరస్థులను గుర్తించి, ఆయా కేసులను చేధించే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో సిసి ఫుటేజులు ఆధారంగా సాక్ష్యాల సేకరణకు, కూడా కార్యాలయాల్లో, వ్యాపార లావాదేవీల్లో పర్యవేక్షణకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. పాఠశాలలు, విద్యాలయాలు, ఆసుపత్రు ల్లోను, ముఖ్య కూడళ్ళలోను, మాట్లాడుతూ ఆ వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్లులో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వలన ప్రజల భద్రతకు భరోసా లభిస్తుందన్నారు. మత కలహాలను, దొంగతనాలను నియంత్రించుటలో భాగంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల వద్ద కూడా సిసి కెమెరాలను ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించామన్నారు. అదే విధంగా దేవతామూర్తులు, దేశ నాయకుల విగ్రహాల భద్రతకు సిసి కెమెరాల పర్యవేక్షణ నుంచి అవసరమన్నారు. కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు, అపార్టుమెంటు వాసులు, ప్రార్థన మందిరాల యజమానులకు వివరించి, ప్రజల భద్రత దృష్ట్యా స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సిసి కెమెరాల ఏర్పాటు ప్రక్రియను ఆయా సబ్ డివిజను అధికారులు ప్రతీరోజూ పర్యవేక్షించాలని విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జిభవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ఏపీవో తనిఖీ

ఫీల్డ్ అసిస్టెంట్‌కి తగు సలహాలు సూచనలు నిర్దేశించిన ఏపీవో

విశాలాంధ్ర-మెంటాడ : ఉపాధి హామీ పథకం పనులు తనిఖీ లో భాగంగా శనివారం బుచ్చిరాజుపేట గ్రామంలో అడివి బంధ చెరువు పని ని ఉపాధి హామీ ఏపీవో చిన్నప్పయ్య ఉపాధి పనులను పరిశీలించి సంతృప్తి చెందారు. పని వద్ద నీరు, నీడతో పాటు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణి చేశారు. సగటు వేతనం 307/-రూ.లు వచ్చే విధంగా పని చేయాలి ఆయన అవగాహన కల్పించారు. పారం పాండ్స్, భూమి అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. ముఖ్యం గా పశువులకు 2లేక 3 త్రాగునీటి తొట్టెలు ఏర్పాటు చేసుకోవాలి అని సూచనలు ఇచ్చాను.పశువులు శాలలు, గడ్డి పెంపకం నకు అవసరం ఉన్న వారు వెటర్నరీ డాక్టర్ సిపార్స్ తో నివేదిక ఇవ్వాలి అని వాటిని గౌరవ జిల్లా కలెక్టర్ మంజూరు కు పంపిస్తామని వెల్లడించారు. హార్టికల్చర్, లో మామిడి, జీడీ, కొబ్బరి, జామతో పాటు పనస, మునగ నర్సరీ, వనాలు మొదలగునవి ఉచితము గా పొందవచ్చు. అవగాహన కల్పించారు.మండలం లో ప్రస్తుతం 4352 వేతన దారులు పనిచేస్తున్నారని సోమవారం నుండి 8000పని చేయుటకు డిమాండ్ తీసుకొని పని పెట్టాలి అని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. డి మాస్టర్, ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా హాజరు పంపించాలి అని తెలియజేశారు. ఉదయం 5:30 నుండి 10:30 గంటల వరకు సాయంత్రం 4గంటల నుండి 6గంటల వరకు ఉన్నతాధికారుల ఆదేశాలు ప్రకారం రెండు పూటలు పనులు చేయాలి అని ఆయన సూచించారు.ముందస్తు కొలతలు ఇవ్వాలని టీఏలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.

పంచ ప్రాధాన్యతలు : 1) పసువుల త్రాగు నీటి తొట్టెలు, 2) ఫారంపాండ్స్ నిర్మాణం, 3)కాలువ పనులు, 4)మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ పనులు, 5)సగటు వేతనంపై 5 అంశాలపై సిబ్బందికి టార్గెట్స్ ఇవ్వడం జరిగిందన్నారు. వేతన దారులలోచదువుకున్న వారిలో ఒకరిని మేట్ గా ఎంపిక చేసుకొని గ్రూప్ వారి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అన్నారు.గ్రూపులో 40 నుండి 45 మంది వేతనదారులు ఉండవచ్చు అని ఆయన అన్నారు.గ్రూప్ సభ్యులకు స్వంత ఫోన్ నెంబర్, పాత బ్యాంకు ఖాతా పని చేయక పోతే వారి పోస్టల్ అకౌంట్ ఉండాలి. అని సూచించారు. 2023-24 గాని 2024-25 ఆర్థిక సం.లలో 100రోజులు పని పూర్తి చేసిన కుటుంబంలో 10వ తరగతి గాని, ఇంటర్ గాని పూర్తి చేసి ఉన్న పిల్లలు ల కు 'ఉన్నతి' పథకం ద్వారా విజయనగరంలో లేదా బొబ్బిలిలో గాని 3నెలల పాటు ట్రైనింగ్ ఇచ్చి, భోజన వసతితో పాటు రూ. 27000 నుండి 30000, వరకు గౌరవ వేతనం శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శిక్షణ తర్వాత అనగా రోజుకు 300/- రూ. చొప్పున) ఇస్తారు అని తెలియజేశారు.

ప్రపంచశాంతి, దేశాల మధ్య స్నేహ, సంస్కృతిక సంబంధాల కోసం "ఇస్కఫ్" నిర్విరామ కృషి

విశాలాంధ్ర-అనకాపల్లి: రవీంద్రనాథ్ ఠాగూర్, హిరేన్ ముఖర్జీ, వి.ఆర్.క్రిష్ణయ్యర్, వేములపల్లి శ్రీకృష్ణ వంటి మేధావుల నాయకత్వం లో ప్రపంచ శాంతి కోసం, దేశాల మధ్య ప్రజలు మధ్య నిరంతర స్నేహ సాంస్కృతిక సంబంధాలు పెంపుదల కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న సంస్థ మన ఇస్కఫ్ అని అనకాపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.ఎ.మాధవరావు అన్నారు. జిల్లా కేంద్రంలో గల సిపిఐ భవనంలో వై.విజయకుమార్ హాల్‌లో 'ఇస్కఫ్"(ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్ షిప్) జిల్లా ద్వితీయ మహాసభ కొడుకుల సూర్య సన్యాసిరావు అధ్యక్షతన జరిగింది. మహాసభ వై.శివరామకృష్ణ ఆధ్వర్యంలో విద్యాధరి ఇంగ్లీష్ మీడియం విద్యార్థినులచే నృత్య ప్రదర్శనలతో ప్రారంభమైంది. మహాసభకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాంద్రేగుల సత్యాంజనేయ హాజరై ఇస్కఫ్ చరిత్రను వివరించారు. విశ్వ మానవ కళ్యాణమే ధ్యేయంగా ఇస్కఫ్ గత 84 సంవత్సరాలుగా దేశంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక సంస్థ అని అన్నారు. 1941లో ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ 1952 లో ఇండో సోవియట్ కల్చరల్ సొసైటీ గాను, 1993లో ఇస్కఫ్ గాను రూపాంతరం చెందిందన్నారు. ఎం ఆర్ ఎస్. ప్రకాష్ మాట్లాడుతూ. ఉమ్మడి విశాఖ జిల్లా లో ఇస్కఫ్ ఆధ్వర్యంలో 2011, 2012, 2013, 2015 సం.లలో విశాఖలోను, 2017 లో విశాఖ స్టీల్ ప్లాంట్ లోను అంతర్రాష్ట్ర సాంస్కృతిక సృత్యోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారని తెలిపారు.అనకాపల్లి జిల్లా మొదటి మహాసభ 2020 జూలై 6న విద్యాధరి స్కూల్ ఆవరణలోను, ద్వితీయ మహాసభ ఇక్కడ వై.విజయకుమార్ హాల్‌లో నిర్వహించుకుంటున్నామని అన్నారు. దాడి శివరాం, జగన్నాథం నాయుడు, ఎం.చక్రపర్తి మాట్లాడుతూ. అసకాపల్లిలో గత దశాబ్ద కాలంగా ఇప్కి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం, మహిళా దినోత్సవం, మాతృ భాష దినోత్సవం, మహాత్మా గాంధీ, నెల్సన్ మండేలా, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి, వర్ధంతి, మతసామరస్యం, రాజ్యాంగం - విలువలు, మార్క్స్, లెనిన్, పాలస్తీనా విమోచన, రష్యా, ఉక్రెయిన్, యుద్ధం తదితర అనేక అంశాల పైన సదస్సులు, సమావేశాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యాన్ని, విజ్ఞానాన్ని ప్రధానం గా విద్యార్థుల్లో కలిగించే ప్రయత్నం చేశాం అని వివరించారు. మహాసభలో సభ్యత్వం, కార్యక్రమాల నిర్వహణ, అనకాపల్లి పట్టణ కమిటీ, అనకాపల్లి జిల్లా కమిటీలను, రాష్ట్ర మహాసభలకు ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులకు మెమెంటో లను అందించి అభినందించారు.

నూతన కమిటీలు ఎన్నిక...

జిల్లా అధ్యక్షులుగా కే.ఎస్. సన్యాసిరావు. ఉపాధ్యక్షులుగా వై. శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఏ. మాధవరావు లను నియమించారు. అలాగే అనకాపల్లి పట్టణ కమిటీ అధ్యక్షులుగా పీ.జే. నాయుడు, ఉపాధ్యక్షులుగా డి.శివరాం, సాయి లక్ష్మణ్, బొట్ట చిన్ని యాదవ్, బి. వీరు నాయుడు, ప్రధాన కార్యదర్శిగా వై మాలతి, కార్యదర్శులుగా ఎం.ఆర్.ఎస్. ప్రకాష్ రావు, ఎం చక్రవర్తి, పీఎంఆర్కే సత్యనారాయణ, బోయిన చిన్నారావు లను నియమించారు.